17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 12 మార్చి 2024
పేజీలు : 11


# సామాజిక సేవ బాధ్యతగా భావించాలి

- ముస్లిం వెల్ఫేర్ సేవలు అభినందనీయం - జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి



తాండూరు మేజర్‌న్యూస్ (మార్చి 11)ః సామాజిక సేవాదృక్పథం కలిగి నుందాలని జడ్పి చైర్ పర్సన్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయ కురాలు పట్నం సునీతారెడ్డి అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని వైట్ ప్యాలెస్ లో జిల్లా ముస్లిం వెల్ఫేర్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్లను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముస్లిం వెల్ఫేర్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్ పటేల్ చేస్తున్న సేవలని కొనియాడారు. పేదలకు ఆర్థికచేకూర్పు ఇచ్చే ఇలాంటి సేవాకార్యక్రమలు చేయడం ఆదర్శనీయమన్నారు. మరో వైపు ప్రభుత్వం కూడా బాధ్యతా యుతంగా, పేదరిక నిర్మూలన దిశగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. మిగతా 3లో

### మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది

# సమాజాన్ని ముందుకు నడిపించాలి

- బాల్యవివాహాలు అరికట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది
- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి
- కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.



కలెక్టర్ నారాయణ రెడ్డిని సన్మానిస్తున్న మహిళ ఉద్యోగులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి11)ఃమహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది సమాజాన్ని ముందుకు నడిపించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం కల్లెక్టరేట్‌లోని సమావేశమందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజల్వన గావించి మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళలు పెట్టుబడి పెట్టండి పురోగతిని వేగవంతం చేయండి అనే థీమ్ తో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. మిగతా 3లో

# మోడీతోనే అభివృద్ధి సాధ్యం



శంకర్ పల్లి,మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ తోనే దేశాభివృాఎద్ధి సాధ్యమని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. శంకర్ పల్లి లోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం సంకేపల్లి మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్, శంకర్ పల్లి మున్సిపల్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు వాసుదేవ్, మోకిల సొసైటీ సభ్యుడు వెంకటేష్ తదితరులు పెద్ద ఎత్తున ఆయన సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆయన సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని గుర్తు చేశారు. 2047 సంవత్సరం వరకు భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ గా ఎదుగుతుందని ఇదే మా వ్యక్తం చేశారు. మిగతా 2లో



### ప్రజావాణి ఫిర్యాదులకు

# పరిష్కారం లేదు

-కాంగ్రెస్ హయాంలోను వినతులకు పరిష్కారం అంతంతే...!
-సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ నిలదీత -అసంతృప్తితో వినతి పత్రాలు దహనం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 11)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని సీపీఐ గత రెండు ఏళ్లుగా పోరాటం చేయటంతో పాటు, అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా ఎటువంటి చర్యలు తీసుకోక పోవటం పట్ల సి.పి.ఐ నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తూ, వినతి పత్రాలను దగ్ధం చేశారు. అనంతరం ఉమా మహేష్, హరినాథ్ లు మాట్లాడుతూ... మిగతా 3లో

# చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

-జడ్పీచైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 11) ః కష్టపడి పనిచేస్తే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డిలతో కలిసి జడ్పీచైర్‌పర్సన్ హాజరై కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లాలో బలంగా ఉందని, పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేస్తే విజయం సాధిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేయడంతో తక్కువ సమయంలోనే గెలుపు అంచులా వరకు వచ్చామన్నారు. 40ఏళ్ల నుంచి కాంగ్రెస్‌లో పనిచేస్తున్న కార్యకర్తలు ఉన్నారని, గత ప్రభుత్వంలో ఎన్నో ఆపర్లు ఇచ్చిన పార్టీని వీడకుండా పార్టీకి సేవలందించడం అభినందనీయమన్నారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులను స్వాగతించాలని సూచించారు. మిగతా 2లో

# యాచారం మీసేవ కేంద్రాన్ని ..అకస్మాత్తుగా తనిఖీ

**- మీసేవ నిర్వాహకునిపై పలు అంశాల పైన సమీక్ష - ప్రజల అవసరాలకి.. మీ సేవలు పనిచేయాలి**

**- రియల్ వ్యాపారులకు.. అడ్డగా మారకూడదు - నిబంధనలు ఉల్లంఘిస్తే తగు చర్యలు ఉంటాయ్ - తహసీల్దార్ అయ్యప్ప**



యాచారం మేజర్ న్యూస్ (మార్చి 11): యాచారం మండల కేంద్రంలో మీసేవ కేంద్రాన్ని అకస్మాత్తుగా యాచారం తహసిల్దార్ అయ్యప్ప తనిఖీ నిర్వహించారు.

సోమవారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వారం రోజులుగా యాచారంలో మీసేవ నిర్వాహకులు మహేష్ వివాదాలు ఎదుర్కొంటున్న సమస్యలు పత్రిక లో పలువురు సర్పంచులు రాజకీయ నాయకులు మీసేవపై పలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. పత్రికలు వచ్చిన వార్తలను చూసి ఆలస్యమైన యాచారం తహసిల్దార్ అయ్యప్ప మీసేవ మహేష్ తో పలు అంశాలపై చర్చించారు. నిబంధనలకు విరుద్ధంగా మీ సేవలో నడపవద్దని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు కులము. ఆదాయము. బర్త్ సర్టిఫికెట్. రైతులకు రిజిస్ట్రేషన్లు ఏవైనా ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు. లేనియెడల మీసేవను రద్దు చేస్తామని మహేష్ ను హెచ్చరించారు. మండల ప్రజలతో. అధికారులతో పాటు రాజకీయ నాయకులు. పత్రికా విలేకరులతో సమన్వయంతో ఉండాలని ఆయన వివరించారు. లేనియెడల భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని తహసీల్దారు హెచ్చరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృాఎష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ ఇందిరమ్మ ఇళ్లకు అధిక పన్నులు వసూలు చేయడాన్ని ఆపాలని కమిషనర్‌కు వినతి

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ వార్డులో జేఎన్ఎన్‌యూఆర్ఎం ఫేస్ – 1, ఇందిరమ్మ ఇళ్లల్లో నివసిస్తున్న పేదలకు అధిక ట్యాక్సు వసూలు చేస్తున్నారని కార్పోరేషన్ కమిషనర్‌కు వివరించారు. ఈ మేరకు కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఉచితంగా పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇళ్లకు టాక్సు కట్టమనడం సరైన పద్ధతి కాదన్నారు. అదే విధంగా పన్నులు కట్టేలేని పరిస్థితుల్లో జీవనం వెల్లదీస్తున్నామని స్థానికంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం కూలీ పనులు చేసుకొని పూట గడిపే నిరుపేదలను టాక్సులు కట్టడం సరైన పద్ధతి కాదని, భవిష్యత్తులో వారికి పన్నుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా స్థానికంగా కనీస మౌలిక వసతులు లేక లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎప్పుడు కూలిపోతాయో తెలియని అయోమయ స్థితిలో ఇళ్లు ఉన్నాయని ఆవేదన తెలిపారు. ఇలాంటి ఇళ్లకు పన్నులు ఎలా చెల్లించాలో తెలపాలని స్థానికులు కోరారు. ఈ మేరకు స్పందించిన కమిషనర్ ఆర్థిక సంవత్సరం మార్చి తర్వాత దీనికి సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసి ట్యాక్స్ నుంచి మినహాయింపు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంసీపీఐయూ నాయకులు హరీష్‌గౌడ్, రాంప్రసాద్, కాలనీవాసులు వెంకటేశ్వర్లు, రమేష్, ఎల్లయ్య, వెంకటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలి



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 11) : ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలోని ఎసిబిఐ బ్యాంకు ముందు జరిగిన నిరసన కార్యక్రమం లో పగడాల యాదయ్య పాల్గొని మాట్లాడారు. ఎలక్ట్రోలలు బాండ్ల వివరాలను వెల్లడించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్బిఐ పాటించాల్సిందేనని అన్నారు మోడీ ప్రభుత్వం ఒత్తిడికి తలోగ్గి ఎన్నికలు అయ్యేదాకా ఎలక్ట్రోలు బాండ్ల వివరాలను వెల్లడించకుండా నాంచాలని ఎస్బిఐ చూస్తుందని అన్నారు బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెవుతూ ఈ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటిని మార్చి 6 లోవు ఎన్నికల కమిషన్ అందజేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్బిఐ విఫలమయింది. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసింది. ఆ వివరాలను

### సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య

వెల్లడించడానికి బదులు ఎస్బిఐ గడువు ముగిస్తున్న సమయంలో మరో 116 రోజులు అదనవు గడువు కావాలని కోర్టును ఆశ్రయించింది. జూన్ 30 కల్లా మొత్తం కోరిన సమాచారమంతా అందజేస్తామని తెలిపింది. అంటే ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా ఉండేందుకు పన్నాగం పండినట్టుగా స్పష్టం అవుతుంది తన కార్యకలాపాలన్నింటినీ డిజిటల్ చేసిన ఎస్ బి ఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్ది రోజుల్లో పొందుపరిచి ఇవ్వలేకపోయిందంటే నమ్మశక్యంగా లేదని పేర్కొన్నారు ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్నీ ఎస్బిఐ అందజేసేలా సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. పబ్లిక్ బ్యాంకును బిజెపి బ్యాంకుగా మార్చవద్దని కోరుతున్నాము ఎన్నికల బాండ్లు మోడీ గారి అతిపెద్ద అవినీతి బాగోతం అని అట్టి బాగోతాన్ని బయటపెడితే పరువు పోతుందని అనే ఆలోచనతో ఇలా చేస్తోంది అన్నారు కార్పొరేట్ శక్తులకు వేల కోట్లు రాయితీలు ఇచ్చి ఆ కార్పొరేట్ శక్తులు ఇచ్చే డబ్బులు ఎందుకు బాండ్ల రూపంలో ఉండాలి అన్నారు కాబట్టి సుప్రీంకోర్టు ఆదేశించిన పద్ధతిలో ఎన్నికల బాండ్ల వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్యాం సుందర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గరాములు, రాజు, స్వామి, మండల కమిటీ సభ్యులు గోపాల్, రవి, వెంకటేష్, నాయకులు అశోక్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని ఇరువురికి గాయాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 11 )ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామ సమీపంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న ఇరువురికి గాయాలు అయ్యాయని ఆమనగల్ ఎస్సై బలరాం నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆకుతోటపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న విడియాల ప్రసాద్ ద్విచక్ర వాహనంపై పాఠశాలకు వెళ్తున్న సమయంలో ఆమనగల్లు వైపు వస్తున్న మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న దార్ల రాములు, వెనుక కూర్చున్న వ్యక్తి లక్ష్మణ్ తో కలిసివస్తుండగా జంగారెడ్డిపల్లి సమీపంలో ఆటోను తప్పించబోయి విడియాల ప్రసాద్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు.. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి వారిని చికిత్స నిమిత్తం ఆమనగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై బలరాం తెలిపారు.

# చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

***మొదటిపేజీ తరువాయి...*** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, వార్డు సభ్యులకు పోటీచేసే నాయకులకు తమ సహకారం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేసి ప్రజలకు సేవలందిస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యమత్యంతో ఉండి కష్టపడి పనిచేస్తే చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంతానికి ప్రాణహిత ప్రాజెక్టు రాకుండా చేసిందని అన్యాయం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని విధ్వాసం చేసి అప్పులు చేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 18గంటలు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. ఆరు గ్యారంటిలో 4 గ్యారంటీలను అమలు చేయడం జరిగిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇచ్చేందుకు సీఎం శ్రీకారం చుట్టారన్నారు. మహాలక్ష్మి పేరుతో కోడళ్ల అందరికి రూ. 2500 అందించనున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకు ఖాళీ అవుతుందన్నారు. బీజాపూర్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. రిజినల్ రింగ్‌రోడ్డు మన ప్రాంతం నుండి వస్తుందని, ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# మోడీతోనే అభివృద్ధి సాధ్యం

**మొదటిపేజీ తరువాయి...** దేశ విదేశాల్లో ప్రధాని నరేంద్ర మోడీ పేరు మార్మ రోగుతుందని, ప్రపంచంలో గొప్ప ప్రధాని ఎవరని సర్వే చేయగా 63 శాతం మంది ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ అని తెలపడం ఎంతో గర్వకారణం అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 400 స్థానాలకు పైగా గెలుచుకొని మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ కానున్నారని వివరించారు. మాజీ శాసనసభ్యులు కేవీస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచర్ల ప్రకాష్, కౌన్సిల్ నెంబర్ ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు రాములుగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృాఎష్ణారెడ్డి, నరసింహారెడ్డి, నందు. జిల్లా ఉపాధ్యక్షులు జంగా రెడ్డి, జిల్లా స్పాక్ పర్సన్ తొండ రవి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా దళిత నాయకులు జ్ఞానేశ్వర్, విఠోబా తదితరులు ఉన్నారు.

# సాదా సీదాగా సర్వసభ్య సమావేశం

**-ప్రజా సమస్యలపై కృషి చేయాలి -తాగునీరు సమస్య పరిష్కరించాలి -ఎంపీపీ కొప్పు సుకన్య భాష**



యాచారం మేజర్ న్యూస్ (మార్చి 11 : యాచారం సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అధ్యక్షతనతో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. సర్వసభ్య సమావేశం ఆలస్యంగా సమావేశం ప్రారంభమైంది. అధికారుల పరిపాలనలో ప్రజా సమస్యల పైన చర్చ సాదసీదగా కొనసాగింది. ఎండలు తీవ్రంగా ఉండటం వలన త్రాగునీరు సమస్య పరిష్కరించాలని ఎంపీపీ సుకన్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కరెంటు సమస్యలు పరిష్కరించాలని ఆమె సూచించారు. రైతుబంధు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఎంపీటీసీలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యల పైన సమీక్ష చేయడంలో విఫలమైందని పలువురు అధికారులు వ్యతిరేకించారు ఈ సమావేశంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య. ఎంపీటీసీలు తాండ్ర లక్ష్మమ్మ. ఇస్రత్ బేగం. ఎంపీడీవో నరేందర్ రెడ్డి. ఎంపీ ఓ ఉమారాణి. తాసిల్దార్ అయ్యప్ప. డి టి సాగర్. సెక్రటరీలు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టడానికే ధరణి స్పెషల్ డ్రైవ్

▶▶ ఒక్క సమస్య పరిష్కారం కాలేక రైతులు కార్యాలయం వద్ద పడిగాపులు ▶▶ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి ▶▶ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ధరణి సమస్యలు పరిష్కరించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 11): కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్పెషల్ డ్రైవ్ లోక్‌సభ ఎన్నికలకోసం ప్రజలను మభ్య పెట్టడానికే అని కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. సోమవారం మండలం కేంద్రంలో జడ్పీటీసీ చాంబర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ భూముల సమస్యల పరిష్కారం కేవలం కాగితాలకే పరిమితమైనదని అన్నారు. మండలంలో 4 వేల పైగా పెండింగ్ ధరఖాస్తులు ఉండగా ఈ నెల 1 వ తేది నుండి 9 వతేది వరకు స్పెషల్ డ్రైవ్‌లో పరిష్కరించవల్సి ఉండగా నేటికి అట్టి వివరాలు ధరణి పోర్టల్‌లో అప్‌డేట్ అయిన దాఖలాలు లేవన్నారు. ధరణి పోర్టల్‌ను నిర్వహిస్తున్న ప్రైవేట్ కంపెనీ అవసరమైన లాగిన్‌లు ఇవ్వకపోవడంతో ధరఖాస్తుల పరిష్కార వివరాలను ఆన్‌లైన్ నామోదు చేయలేక పోతున్నామని రెవెన్యూ అధికారుల తెలుపుతున్నారని వారు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తుల పరిష్కారం ఎప్పుడెప్పుడని రైతులు తాహసీల్దార్ కార్యాలయం చూట్టూ ఎండలో పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ధరణి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇదే విధంగా ఇబ్బందులకు గురిచేస్తే బీఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలోయూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళ కార్తిక్, కార్యాలయ కార్యదర్శి బర్కం వెంకటేష్, ఎస్సీసెల్ అధ్యక్షుడు గుయ్యని సామయ్య, ఎడ్ల రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి అధికారులతో చైర్మన్ సమావేశం



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 11)ః మణికొండ మున్సిపల్‌లోని కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ నరేందర్‌రెడ్డి హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ అధికారులు మరియు మున్సిపల్ అధికారులతో తాగునీటి సమస్యపైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నీటి సరఫరా సమయాన్ని గంట నుండి మరోక గంటకు పెంచాలని కొరారు. ఎత్తులో ఉన్న కాలనీలకు బూస్టర్లు అందేలా చూడాలన్నారు. అనంతరం జలమండలి రవీందర్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ గత 15 రోజుల క్రితం పైపులైన్‌లు పలగిపోవడం వలన నీటికి అంతరాయం జరిగిందని అన్నారు. సమస్యను తర్చిదిద్దామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ పురుషోత్తంరెడ్డి, మరియు కో అప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్ హెచ్‌ఎండ బ్ల్యూ ఎస్ డిజిఎం, మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

### -చెడువ్యాసనాలకు దూరంగా ఉండాలి -ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 11) ఃచేవెళ్ల మండల పరిధిలోని దామరిగిద్ద గ్రామంలో జాతీయ క్రీడకారుడు బోడ అనిల్‌కుమార్ స్మారకార్థం 5 ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి, ఓపెన్ టూ అల్ వాలీబాల్ టోర్నమెంట్ ముగిశాయి. రెండురోజుల పాటు జరిగిన ఉత్కంఠగా, ఉత్సాహంగా జరిగిన పోటీలో షాద్‌నగర్ జట్టు ప్రథమ స్థానంకు రూ.70వేల నగదు, షీల్డ్, దామరిగిద్ద జట్టు ద్వితీయ స్థానంకు రూ.50వేలు నగదు, షీల్డ్, అజీజ్‌నగర్ జట్టు తృతీయ స్థానంకు రూ.30వేలు నగదు, షీల్డ్‌ను దామరిగిద్ద మాజీ సర్పంచులు వెంకటేశంగుప్తా, మధుసూదన్‌గుప్తాలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని సూచించారు. ఆటల పోటీలు యువతలో ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆటలపై దృష్టి సారించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మిట్ట వెంకట్‌రంగారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సోసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు చీలం ప్రతాప్‌రెడ్డి, సమతా సైనిక్‌దళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచన్‌పల్లి రామస్వామి, మాజీ వార్డు సభ్యులు అనిల్, అంజయ్య, కుర్మ సంఘం అధ్యక్షులు



రాము, అర్గనైజర్లు రాజు, సామేల్, వెంకటేష్, సిమోన్, రవి, మహేందర్, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 11)ః అంతర్జాతీయ మహిళా దినొత్సవ వేడుకలను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని కృషి పౌండేషన్ వ్యవస్థాపకురాలు, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి ఆద్వర్యంలో మణికొండ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి మహిళా దినొత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ముందుండి పనిచేయాలని అన్నారు. ఆడది అంటే కేవలం వంటింటికి మాత్రమె పరిమితం కాదని అన్నారు. అనంతరం డాన్సులు, ఆటలతో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమ, సంధ్య, పద్మ, జ్యోతి, అన్నపూర్ణ, రాగా, అశోక్, ప్రసాద్, ప్రభావతి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## దాతల సాయం అభినందనీయం - ప్రధానోపాధ్యాయుడు నారాయణ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 11) : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సాయం అభినందనీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ రెడ్డి అన్నారు. విర్బ్యాక్ అనిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 53వేలు విలువ గల నీటి శుద్ధి యంత్రాన్ని అందజేశారు. అనంతరం బడంగ్‌పేటకు చెందిన భీమా అనే యువకుడు 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్, స్కేల్‌తో కూడిన కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నారాయణ రెడ్డి మాట్లాడుతూ గొప్ప స్థాయిలో ఉన్నప్పటికి మారుమూల ప్రాంతాల్లో విద్యాభివృద్ధి జరగాలనే లక్ష్యంతో పాఠశాలకు సహకారం అందించి దాతృత్వాన్ని చాటుకున్న విర్బ్యాక్ అనిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సభ్యులకు, బడంగ్‌పేటకు చెందిన భీమా అనే యువకునికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు దాతలు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగిం చుకొని విద్యారంగంలో రాణించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ బిజినెస్ మేనేజర్ సిరాజుద్దీన్, శివకుమార్ రెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ సుధా రెడ్డి, ఉపాధ్యాయులు సలీం ఖాన్, తుల్జారాం, జి. నారాయణ రెడ్డి, జగన్, రాజ మల్లయ్య, కేశవరావు, రాఘవేందర్, సిఆర్‌పి జగదీష్, గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు అశ్వాల బాల్‌రాజ్, ఫ్రెండ్స్ యూత్ సెక్రటరీ జక్క శేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 11): పదో తరగతి తమతో చదువుకుని అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహయం చేసి అండగా నిలిచారు. సిద్దాపూర్ గ్రామానికి చెందిన శ్రీశైలం కందుకూరు ఉన్నత పాఠశాలలో 1994-95 పదవ తరగతి పూర్తి చేసున్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు రూ.50 వేల రూపాయలు స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మనో ధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, సునిత, సంతోష, మల్లారెడ్డి, అంజయ్య, జనార్ధన్, సుదర్శన్, లక్ష్మారెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, యాదగిరి, జంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఉప్పల్ బస్ డిపో వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం
- పాలాభిషేకం చేసిన తోటకూర వజ్రేష్ యాదవ్, ఆర్టీసీ ఉద్యోగులు



ఉప్పల్ డిపో వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఆర్టీసీ ఉద్యోగులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 11): కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకి క్షీరాభిషేకం చేశారు. ఈ మేరకు టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 22% పిఆర్సీ ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బిసి వెల్ఫేర్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,చిత్ర పటాలకి ఉప్పల్ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోందని,ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కే చెందుతుందని అన్నారు. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ.500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేయడం, తాజాగా టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుందని, ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. దీనివల్ల ఏ ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఘట్కేసర్ మండల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు వార్డ్ మెంబర్లు,కౌన్సిలర్లు కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,ఓబీసీ సెల్, మైనారిటీ సెల్, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

- జిల్లా రెవెన్యూ అధికారిణి హరి ప్రియ



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 11): ప్రజావాణిలో వచ్చే సమస్యల కు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్వో హరి ప్రియ మాట్లాడుతూ... జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి కచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 77 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

# అధికారుల గైర్హాజరుపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు

- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించాలి
- ఎంపీపీ జైదుపల్లి విజయలక్ష్మి



మిషన్ భగిరథ సమస్యలపై మాట్లాడుతున్న ఎంపిటిసి

ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 11): మండల స్థాయి అధికారులు సర్వసభ్య సమావేశానికి రాకపోవడంతో ప్రజా ప్రతినిధులు గ్రామాలలోని సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ఎంఈఓ బాబు సింగ్,ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ, ఏపీవో సురేష్, ఇంచార్జ్ ఏపీఎం పండరినాథ్,విద్యుత్ శాఖ మండల అధికారి వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఎంబి ఏఈ శ్రావణ్,మండల పశు వైద్యాధికారు లు గైర్హాజరు కావడంతో గ్రామస్థాయిలో ఉన్న స్థానిక సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని జడ్పిటిసి కోస్నం సుజాత, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఎంపీడీవో నర్సింహులు స్పందిస్తూ సమావేశానికి రాని మండల స్థాయి అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల పరిధిలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి





తీసుకువస్తే సమస్య లను పరిష్కరిస్తానని తెలిపారు.అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజల సమస్యలను వెంటనే తీర్చాలన్నారు.గ్రామాలలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీపీ విజయలక్ష్మి అధికారులను సూచించారు. మిషన్ భగీరథ నీరు వారానికి రెండు రోజులు రావడం లేదని దీంతోపాటు గ్రామంలో మొత్తం లీకేజీలే ఉన్నాయని ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్నూర్ సోమారం ఎంపీటీసీ రవి సభా దృష్టికి తీసుకువచ్చారు. కేరెల్లి నుండి బుగ్గ వెళ్లే రోడ్డు లో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గత సర్వసభ్య సమావేశంలో ఆర్ఎంబీ అధికారుల కు విన్నవించిన పట్టించుకోవడంలేదని దీంతో చాలామంది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రజాప్రతినిధులు సభా దృష్టికి తీసుకువచ్చారు.

ప్రతి గ్రామ పంచాయతీలో పొలాలకు వెళ్లేందుకు అనుసంధానంగా కనీసం రెండు ఫార్మేషన్ రోడ్లు వేయాలని ఎంపీడీవో అధికారులకు సూచించారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే సమస్యను త్వరితగతిన పరిష్క రిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాహిదా బేగం,ఎంపీటీసీ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధితోనే దేశాజాభివృద్ధి

- చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి



వికారాబాద్ మేజర్‌న్యూస్ (మార్చి 11): రుద్రమదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో ఎంపిక చేయబడిన 800 మంది మహిళలతో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలలో కొండా విశ్వేశ్వర రెడ్డి పాల్గొన్నారు. వికారాబాద్, ఆలంపల్లి, సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో సమావేశంలో నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో ఒక కుటుంబంలో కొడుకు, కూతురు ఉంటే కొడుకుని ప్రయివేట్ స్కూల్ కు కుతురిని ప్రభుత్వ పాటశాలకు పంపిస్తున్నరంటె ఆడవాల్లపై చిన్ననాటి నుండి చులకన భావాన్ని చుపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ సరిగా ఉండవు అపుడు నాకు అర్ధం అయినది ఎమిటంటే మహిళలపై ఎంతో నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలుస్తుంది అన్నారు. అందుకె మహిళలు గొంతెత్తి సమాజంలో మార్పు వచ్చేలా ప్రతి మహిళ తన గళాన్ని వినిపించాలి అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రెండు మాటలు అంటారు మహిళలు మరియు పురుషులు వేగంగా దేశాన్ని ముందుకు నడపాలని, మోడీ ప్రవేశ పెట్టె ప్రతి పథకం కుల, మత రహితంగా ఉంటూ దెశంలోని ప్రతి ఒక్కరికి ఉపయోగ పడె విధంగా ఉంటాయన్నారు, దేశం ను 10 వ స్థానం నుండి 5వ స్థానానికి తిసుకువచ్చిన ఘనత, 2047 సంవత్సరం కల్లా ప్రపంచంలో 1వ స్థానం ఖచ్చితంగా వస్తుంది అని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జి స్వాతి, వ్యవస్థాపకురాలు రుద్రమదేవి ఫౌండేషన్; సదానందరెడ్డి, మాజీ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా; నటి మరియు యాంకర్ ఝాన్సీ, లావణ్య రెడ్డి, డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.



# జనం మెచ్చిన నేత- రాకంచెర్ల పెంటన్న

- నూతన హనుమాన్ ఆలయా నిర్మాణానికి రూ. **51000** వేల విరాళం
- ప్రమాదవశాత్తు మరణించిన ఓ కుటుంబానికి రూ. **50,000** వేల ఆర్థిక సాయం అందజేత



పూడూరు మేజర్ న్యూస్ (మార్చి 11): ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటానని మాజీ సర్పంచ్ పెంటయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని సోమను గుర్తి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన సాయి కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారికి అండగా నిలిచారు. అదే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి 51 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత అని అన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటాన ని అన్నారు. సాయి కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లల బంగారు భవిష్యత్తు చదువు ను దృష్టిలో పెట్టుకొని వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. యువత చెడు మార్గంలో కాకుండా క్రమశిక్షణతో వెలుగొందాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో/కళాశాలలో చదివే విద్యార్థుల కొరకు మేము సైతం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకుంటారని భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి ఎదిగే ఒక గొప్ప సంకల్పాన్ని నేర్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివారెడ్డి కూర్మ వెంకటేష్, గోపాల్ పెద్ద నారాయణ, బందయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### –పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్



చేవెళ్ల, మేజర్ న్యూస్ (మార్చి 11) :అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో పీడీఎస్‌యూ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నారాయణ, శ్రీచైతన్యలాంటి కార్పోరేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ విద్యాసంస్థలు వివిధ రకాల ఫీజుల పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తులో ఉంటూ కార్పోరేట్ విద్యసంస్థలకు కొమ్ముకాస్తున్నాయని మండిపడ్డారు. పిట్‌నెస్ లేని బస్సులు నడుపుతూ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, స్కూల్ యూనిఫాం అమ్ముతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం పీడీఎస్‌యూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షులు కొజ్జెంకి జైపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు మల్లేపల్లి సురేష్, సహాయ కార్యదర్శి అశోక్ తదితరులు ఉన్నారు.

# మీర్‌పేట్ మేయర్ పై తూస్‌మన్న అవిశ్వాసం

- గైరాజరైన కార్పొరేటర్లు.. హాజరైన 29 మంది కార్పొరేటర్లే
- నిరాశతో వెనుదిరిగిన బిజెపి కార్పొరేటర్





బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 11): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పై కార్పొరేటర్లు పెట్టిన అవిశ్వాసం విగిపోయిందని కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్ ప్రకటించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎం ఎం సి మేయర్ దుర్గా అవిశ్వాసం తీర్మానం పై సంతకం చేసిన 31 మంది కార్పొరేటర్ల సమావేశానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ఆదేశాల మేరకు సోమవారం జరిగిన అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో అవిశ్వాస తీర్మానం పై సంతకం చేసిన 31 మంది కార్పొరేటర్ల గాను 29 మంది కార్పొరేటర్లు హాజరు కావడం కోరం లేకపోవడంతో అవిశ్వాసం విగిపోయిందని ఆర్డీఓ సూరజ్ కుమార్ సమావేశం జరగలేదని ప్రకటించారు. మళ్లీ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా దుర్గా దీప్ లాల్ చౌహాన్ కొనసాగుతారని ఆర్డీఓ ప్రకటించారు. 11:00 గంటల నుండి 12:30 గంటల వరకు పెట్టిన సమయంలో 11:30 గంటల వరకు ఎవరు రాకపోవడంతో రెండోసారి 11:30 గంటల నుంచి 12:00 గంటల వరకు చివరిగా 12 గంటల 20 నిమిషాలకు 29 మంది కార్పొరేటర్లు సమావేశానికి హాజరయ్యారు. ఈ అవిశ్వాస తీర్మానం కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిచమైన భద్రత ఏర్పాట్లు చేశారు. అవిశ్వాస తీర్మానానికి గైరాజరైన కార్పొరేటర్లు, నిరాశతో వెనుతిరిగిన బిజెపి కార్పొరేటర్ తోపాటు అవిశ్వాసం తీర్మానానికి సంతకం చేసిన కార్పొరేటర్లు కూడా నిరాశతో వెళ్లిపోయారు. ఈ సమావేశానికి బాలాపూర్ ఎమ్మార్వో మాధవి రెడ్డి,మీర్పేట్ కమిషనర్ చంద్రశేఖర్గుప్తా,మేనేజర్ వెంకటరెడ్డి, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రూట్ జెల్లీలో పురుగులు




కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 11): కల్తీ వస్తువులు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వివరాలకు వెళ్తే కందుకూరు మండలంలో కొత్తగూడ చౌరస్తాలో నివాసం ఉంటున్న చెన్నారెడ్డి శంషాబాద్ సమీపంలో మెట్రో షాపింగ్ మాల్‌లో స్క్వార్జ్ ఫ్రూట్ జెల్లీ డబ్బాలను ఈ నెల 3వ తేది కొనుగోలు చేశారు. ఆదివారం సాయంత్రం డబ్బాలను తెలిచి చూస్తే కాళ్ళ జెర్రి, మరో పురుగు కనిపించడంతో నివ్వరపోయారు. పేరు పొందిన మాల్ లో నాసిరకం వస్తువులను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన చెందారు.

## బీజేపీ గెలుపుకు కృషి చేయాలి

### రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఓబీసీ నాయకులంతా ఏకమై బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఓబీసీ సామాజిక సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపించుకొని ప్రధానిగా మోడీని ఎన్నుకోవాలన్నారు. ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్‌కుమార్‌గౌడ్, రాజేంద్రనగర్ అసెంబ్లీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రోటోకాల్ ఇంచార్జ్ సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, ఓబీసీ మోర్చా రంగారెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకటేష్, అసెంబ్లీ కో కన్వీనర్ మహాలింగంగౌడ్, నాయకులు కొమురయ్య, సత్యనారాయణ, అడికె రాజు, నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు చిక్కిరి భిక్షపతి యాదవ్, బీజేఎంసీ అధ్యక్షులు మహేష్ యాదవ్, నార్సింగి మున్సిపాలిటీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ అప్ప, మణికొండ కౌన్సిలర్ వందన, మైలమోచి నాయకురాలు ఇందిర, లక్ష్మి, నార్సింగి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు గోవిందిగారి శివరాజ్, డాకూరి నవీన్, మెండే నాగేష్, బుచ్చిరెడ్డి, బాబురావు, జైపాల్‌రెడ్డి, ప్రభాకర్, అనిల్‌కుమార్, దండోటికా నాగేష్, ప్రభాకర్, దుద్దాల మల్లేష్, కే.సురేందర్, చెన్నయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్ల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగల్ల బాస్కర్




తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(మార్చి11): ఎన్నికల ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికి, కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న ఎస్ బి ఐ మొండి వైఖరి నిరసిస్తూ సోమవారం సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి.కిషన్ అధ్యక్షతన స్థానిక ఎస్ బి ఐ బ్రాంచ్ ముందు ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశించినా ఎలక్ట్రోరల్ బాండ్ల విషయంలో ఎస్బిఐ ప్రదర్శిస్తున్న కపటత్వాన్ని, దాపరికాన్ని, పారదర్శకతని పాతరేసే విదానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఐ ఎం) తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఒక జాతీయకరించబడిన బ్యాంకు గా ఉండి సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసే విధానం ఎస్ బి ఐ కస్టమర్ల విశ్వాసం కోల్పోతోందని అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో బిజెపి పార్టీ ఎలక్షన్ కమిషన్ కి సమర్పించిన లెక్కల్లో తనకు రూ.2360.84కోట్ల వివరాలు రాగా, రూ.2120.06 కోట్లు ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో వొచ్చిందని తెలిపిందని అలాంటి విషయాన్ని బయట పెట్టమని సుప్రీంకోర్టు కోరితే సాంకేతిక సమస్యలను చూసి సాగదీసి పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ను దాటించి బిజెపికి సహాయపడే వైఖరిని ప్రదర్శిస్తుండడం సిగ్గుచేటని, ఎస్ బి ఐ యాజమాన్యం బిజెపి చేస్తున్న అవినీతి రాచకత్వాన్ని పెంచి పోషించే విధంగా తోడ్పడడం అత్యంత దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనుక వెంటనే ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బి.సామేల్, డి.జగదీష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె జగన్, ఇ.నర్సింహా, ఆలంపల్లి నరసింహ, ఏ రవికుమార్ నాయకులు ఏంజె ప్రకాష్ కరత్, బి.శంకర్, ప్రణయ్, మస్కు చరణ్, జె రుద్రకుమార్, జి.కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామంకు గ్రామ పంచాయతీ నిధులు ఎలా కేటాయిస్తారు

### సూపరింటెండెంట్ రహమాన్ వివరాలు కోరిన కొత్తగూడ గ్రామస్తులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 11): మండలంలోని కొత్తగూడ గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా నిర్మిం చడానికి రూ.12.60 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, కాని మాజీ సర్పంచ్ గ్రామ పంచాయతీ నిధులు ఏవిధంగా ఇస్తారని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సామ ప్రకాష్‌రెడ్డి, మాదవ చారీ సోమవారం సూపరింటెంట్‌కు వినతిపత్రం అందజేశారు. తన సొంతంగా రూ.9.25 ఖర్చు చేసాని సాధ ఎల్లారెడ్డి, వెంకటమ్మ పేర్లతో శిలాఫలకం వేసారని పేర్కొన్నారు. ఇట్టి భవనానికి ఎన్ని నిధులు ఖర్చు అయియ్యాయని, శిలాఫలకం పెట్టవచ్చా వివరించాలని,ఇట్టి విషయంపై చర్యలు చేపట్టాలని కోరారు.

## కబ్జాకు గురైన దుబ్బకుంట చెరువును కాపాడాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన తుర్కయంజాల్ గ్రామస్థులు



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 11): అబ్దుల్లాపూర్ మెట్ మండలం, తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు లో గల దుబ్బకుంట చెరువును ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జాకు పాల్పడి చదును చేసి ఓపెన్ ప్లాట్ల పేరుతో కోట్ల రూపాయలు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని తుర్కయంజాలు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.కబ్జాకు గురైన దుబ్బకుంట చెరువును కాపాడాలని కోరుతూ సోమవారం తుర్కయంజాలు గ్రామస్తులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు మరియు ఆర్డీవో కు వినతి పత్రాలను అందచేశారు. సానుకూలంగా స్పందించిన ఆర్డీవో గ్రామస్తుల పిర్యాదు మేరకు కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.తక్షణమే తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి వెంటనే ప్రభుత్వ హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

## చల్లా వంశీచందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన భగవాన్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 11) : సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి సోమవారం మహబూబ్ నగర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

## ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్



కలెక్టరేట్‌లో వినతి పత్రం అంద జేస్తున్న ... ఎస్ఎఫ్ఐ సభ్యులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 11)ః** మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ కలశాలలు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్ ఎఫ్ ఐ సభ్యులతో కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మేడ్చల్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నీ ఏర్పాటు చేయాలని గత 2007వ సం॥ల నుండి పోరాటం చేస్తున్నామని, ఇప్పటి వరకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని ఏర్పాటు చెయ్యక పోవడం చాలా దారుణం అని పేర్కొన్నారు. మేడ్చల్ మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రవేట్ కాలేజీల్లో ప్రతి సం॥ దాదాపు 3500 మందికి పైగా ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులు విద్యను పూర్తి చేసుకొని,ఉన్నత చదువులకై ప్రవేటు కాలేజీలలో చదవలేక కంపెనీలలో,హోటల్లో పనులకు వెళ్తున్నారని అన్నారు. అమ్మాయిలను పట్టణాకి పంపించలేక పెళ్ళిలు చేసి వారి బంగారు భవిషత్ నీ మొగ్గలోనే తల్లి తండ్రులు పేదరికం మూలాన తుంచి వేస్తున్నారని వాపోయారు. నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు అనే విషయన్ని దుష్టిలో పెట్టుకొని వెంటనే మేడ్చల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ వారు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తే మేడ్చల్, సుచిత్ర, అల్వాల్, శామీర్పేట్, అలియాబాద్, తుర్కపల్లి, వంటిమామిడి కోకోండా, తుప్రాస్, కీసర, ఘట్కేసర్ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థిని,విద్యార్థులకు న్యాయం చేసినవారౌతారని ప్రభుత్వానికి తెలియజేశారు. మొన్నటి కాంగ్రెస్ ప్రజా దీవెన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గురించి మాట్లాడతారేమో అని విద్యార్థులు వేయికళ్లతో ఎదురు చూశారని,డిగ్రీ కాలేజీ విషయం మాట్లాడకపోయేసరికి విద్యార్థిని, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసారు.

ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎన్నిసార్లు పోరాటాలు చేసిన నాటి బీఆరెస్ ప్రభుత్వ పాలకులు పట్టించుకోకపోవ డం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వలో అనేక పోరాటాలు చేసిన డిగ్రీ కాలేజీ ఇవ్వలేకపోయారని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లోనే మేడ్చల్లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు. ఆ హామీని నిలబెట్టుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తరపున డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు. మేడ్చల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఈ అకాడమి 2024-2025 సంవత్సరంలో డిగ్రీ కాలేజీ ప్రారంభం అయ్యేటట్టు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.. మేడ్చల్ నియోజకవర్గంలోని షామీర్పేట్, కీసర ఘట్కేసర్, మేడిపల్లి మండలాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ లు డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం ను హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు ముఖ్యర కిరణ్ కుమార్, కట్టకూరి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్‌గా కె.హన్మంతు ఎన్నిక



మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్‌గా నియామక పత్రం అందుకుంటున్న కె.హన్మంతు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 11): కొడంగల్ మండలంలోని పెద్దనందిగామ గ్రామానికి చెందిన కె.హన్మంతును మ త్స్యశాఖ వికారాబా ద్ జిల్లా డైరెక్టర్‌గా ఎన్నుకున్నారు. సోమవారం వికా రాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన మత్స్యశాఖ చైర్మన్, డైరెక్టర్‌ల ఎన్నికలో కె.హన్మంతును డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడంతో మత్స్యకారుల అభ్యున్నతి కోసం తన వంతుగా సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు.

# అనారోగ్యంతో రిటైర్డ్ హెచ్‌ఎం మృతి



అనారోగ్యంతో మృతి చెందిన
రిటైర్డ్ హెచ్‌ఎం శ్యామ్‌రావు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 11): కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్ గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం శ్యామ్‌రావు అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్థులు సంతాపం తెలిపారు. మంగళవారం టేకుల్‌కోడ్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఆర్ ఎంపి డాక్టర్ అహ్మద్‌పై ఎట్టకేలకు పోలీస్‌లకు ఫిర్యాదు చేసిన మంజుల

- నగ్న వీడియోలు వైరల్ చేసిన కేసులో ఫిర్యాదు చేసిన బాధితురాలు
- తాండూరులో తీవ్ర సంచలనం తీవ్ర సంచలనం కలిగించిన కేసు



వివరాలు వెల్లడిస్తున్న బాధితురాలు మంజుల

తాండూరు, మేజర్‌న్యూస్ (మార్చి 11)ః తాండూరు పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్‌లో ఆర్‌ఎంపి డాక్టర్‌గా క్లీనిక్ నడుపుతున్న అహ్మద్‌పై మంజుల అనే బాధితురాలు సోమవారం నాడు తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవలనే నగ్నవీడియోలు వైరల్ చేసిన ఆర్ ఎంపి డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చిన విషయం తెలిసిందే. నగ్నవీడియోలు వైరల్ చేసిన కీచక ఆర్ ఎంపి డాక్టర్ వ్యవహారం మొట్టమొదటగా సూర్య ధినపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే... ఈ మేరకు బాధితురాలైన మంజుల పూర్తి వివరాతో కూడిన ఆమెకు జరిగిన అన్యాయం గురించి తాండూరు పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం... డాక్టర్ అహ్మద్ తనను నమ్మించి మత్తు మందు ఇచ్చి గత నెల 20వ తేది మద్యాహ్నం 3.00 గంటల సమయంలో క్లీనిక్‌లో ప్రతి రోజు లాగా నర్సుగా పని చేయడానికి వెళ్లగా ఎదో మాయామాటులు చెప్పి మత్తుమందు ఇవ్వడంతో స్పహ కోల్పోయానని తెలిపారు. తను పూర్తిగా మత్తులోకి వెళ్లగానే ఒక ఆటోలో శివాజిచౌక్ ప్రాంతాంలోని తన ఇంటికి తీసుకెళ్లారని తెలిపారు. అక్కడ ఇంటికి తీసుకెళ్లి తనను రకరకాలుగా బెదిరించి మత్తులోనే ఉండగానే అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపారు. ఆ సమయంలో ఎంత బతిమాలిన తనను కులం పేరుతో బూతులు తిడుతూ విపరీతంగా కొట్టి రాత్రంతా అత్యాచారం చేసినట్లు తెలిపారు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడని ఉదయం తను స్పహలోకి రాగానే బయటకు వచ్చి తమ ఇంటికి వెళ్లిపోయానని తెలిపారు. అదేరోజు తరువాత ఫోన్ చేసి తాండూరులో నీకు ప్లాట్ ఇస్తానని పెద్ద మొత్తంలో డబ్బులు ఇస్తానని చెబుతూ ఈ విషయాన్ని ఎవ్వరికి చెప్పవద్దని బెదిరించాడన్నారు. అదే విధంగా పోలీస్‌లకు ఫిర్యాదు చేయాలనుకున్న కొందరు వ్యక్తులు మద్యలో జోక్యం చేసుకొని ఎవ్వరికి ఫిర్యాదు ఏమి ఫలితం ఉండదని వారు కూడా తనను బెదిరించాడని, అప్పుడు దిక్కులేని స్థితిలో ఉండిపోయానన్నారు. ఇప్పుడు జరిగిన అన్యాయం గురించి తెలుసుకొని పోలీస్‌లకు ఫిర్యాదు చేయడానికి ముందుకు వచ్చానని స్థానిక పోలీస్ స్టేషన్‌కువచ్చినట్లు తెలిపారు. కొందరు రాజకీయ నేతలు కూడా ఇందులో డాక్టర్‌కు మద్దతుగా ఉండి తనను బెదించారని నాపై అత్యాచారం చేసి నగ్నవీడియోలు వైరల్ చేసిన డాక్టర్‌పై చటటరిత్య చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. న్యాయం జరగకపోతే పోలీస్ స్టేషన్ ముందు ఆత్మహత్య చేసుకుంటానని ఆమె వెల్లడించారు.

# ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్

- పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 11)ః ముస్లిం సోదరులకు అతిపవిత్ర మాసం రంజాన్ మాసమని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా ముస్లిం సోదర సోదరిమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే రంజాన్ మాసంలో ప్రతిదినం రోజా (ఉపవాసాలు) తరావి,నమాజ్లతో ముస్లిం ప్రజలందరు సంతోషంగా రంజాన్ మాసాన్ని జరుపుకోవాలని మేయర్ వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఉర్దూ మీడియంలో విద్యార్థులే ఉపాధ్యాయలు అయినా వేళ



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 11)ః మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యా యులై బోధన సామాగ్రిని ఉపయోగించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యాశాఖ అధికారిగా మహమ్మద్ ముజఫర్ మండల అధికారిగా నసీమా బేగం వ్యవహరించారు. మొత్తం 11 మంది విద్యార్థులు ఉపధ్యాయులుగా వ్యవహరించారు. ప్రధాన ఉపాధ్యాయుడుగా మహమ్మద్ ఉమ ర్ వ్యవహరించాడు. ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాస్మిన్ సుల్తానా ఉపాధ్యాయులు ఎండి. నసీరుద్దీన్, బషీర్, రేణుక, సయ్యద్, స్కూల్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి వ్రత పూజలో పాల్గొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ.



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 11)ః దోమ మండలపరిధిలోని మోత్కూర్ గ్రామంలో కొత్తపేట సత్యనారాయణ ఆహ్వానం మేరకు సత్యనారాయణ స్వామి వ్రత పూజకుహాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకు రాలు రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో ఆనంద్,రవికుమార్, మొగులయ్య, గోపాల్, యాదయ్య, ఎల్లయ్యకుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



టి.ఎన్.జీ.వో కేంద్ర సంఘం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన మారాం జగదీశ్వర్ ను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ జిల్లా టి.ఎన్.జీ.వో అధ్యక్షులు రవి ప్రకాష్ .... మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి, 11):

# పార్లమెంట్ ఎన్నికల్లో

# బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**● బి.కృష్ణయ్యతో మాజీ సీఎం కేసీఆర్ ● కృష్ణయ్య నీకు భవిష్యత్తులో న్యాయం చేస్తా... అని కేసీఆర్ హామీ**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి11):చేవెళ్ల పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణయ్యకు సూచించారు. సోమవారం వికారాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు భూమోల్ల కృష్ణయ్య తన కుమారుడు బి.స్టాలిన్,తమ్ముడు ఉంగురు కృష్ణ,ఎన్.పవన్, ఎం.విజయ్‌లతో కలిసి మాజీ సీఎం కేసీఆర్‌ను నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాసీ సీం కేసీఆర్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే వికారాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగకరంగా ఉంటదని ,పార్టీ కార్యకర్తలకు బలం ఉంటదని తెలిపినట్లు బి.కృష్ణయ్య తెలిపారు.వికారాబాద్ జిల్లాకు కేంద్రం నుండి నిధులు రాబాట్టడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచించినట్లు కృష్ణయ్య తెలిపారు.తక్కువ టైంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత పెరిగిందని,



మాజీ సీఎం కేసీఆర్‌తో కృష్ణయ్య,
ఆయన కుమరుడు స్టాలిన్.

కార్మికులను, ఉద్యోగులను, యువకులను,కలిసి ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరాలని సూచించినట్లు కృష్ణయ్య తెలిపారు. చాలామంది పార్టీని వీడి వెళ్లినప్పటికీ నీవు సిపిఎం పార్టీ నుండి వచ్చి బిఆర్ఎస్‌లోనే గట్టి నాయకునిగా కొనసాగుతున్నందుకు భవిష్యత్తులో నీకు తప్పకుండా న్యాయం చేస్తానని మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని కృష్ణయ్య తెలిపారు.అనంతరం కృష్ణయ్య కుమారుడు స్టాలిన్‌కు మాసీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలో జిపి బిల్డింగ్స్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

**● టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(మార్చి11): జిల్లాలో గ్రామా పంచాయతి బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం ఆయన టెలి కాన్ఫరెన్సు ద్వారా జిల్లాలో జరిగే అభివృద్ధి నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా టెలికాన్ఫరెన్సులో ఆయన మాట్లాడుతూ....గ్రామా పంచాయతి బిల్డింగ్ లేకుండా గ్రామా పంచాయతి ఉండకూడదని,నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి రోజు జరగాల్సిన పనులకు ఎన్ని మిల్లర్లు, ఎంత మంది లేబర్ ఉంటె పనులు త్వరగా పూర్తి చేయవచ్చు అనే విదంగా ముందుకెళ్ళాలని సూచించారు.అంచనాల మేరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మండలల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడ కూడా ఆగ కుండా పనులు జరగాలని తెలిపారు.ప్రతి



గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి , పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలని అన్నారు.ఈ నెల 15 వరకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో సి సి రోడ్లకు మంజూరైన నిధులతో అంచనాలను రూపొందించుకుంటూ సి సి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని తెలిపారు.ఈ సందర్భంగా మండ లాల వారిగా నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకు న్నారు.ఈ టెలి కాన్ఫరెన్సులో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు డిఇలు, ఇఇ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఎస్పీ కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సిసిఎస్ సీఐలు అన్వార్‌పాషా,రఘురామ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి11): వికారాబాద్ సిసిఎస్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌లుగా బదిలీపైన వచ్చిన అన్వార్ పాషా, రఘురామ్‌లు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అంద జేశారు.

ఎస్పీ కోటిరెడ్డికి బొకే అందజేస్తున్న సీసీఎస్ సీఐ అన్వార్ పాషా.



ఎస్పీ కోటిరెడ్డికి బొకే అందజేస్తున్న సీసీఎస్ సీఐ రఘురామ్.

## ప్రధాన రోడ్డు పక్కనే అక్రమ నిర్మాణం?

**● వికారాబాద్‌లో బాలాజీ తారాచంద్ స్వీట్ హౌజ్ భవనంలో అదనపు నిర్మాణాలు ● ఇటీవల అక్రమ కట్టడాల పనులను నిలిపివేసిన మున్సిపల్ అధికారులు! ● అయినా దర్జాగా కొనసాగుతున్న నిర్మాణ పనులు**

వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 11): వికారాబాద్ మున్సిపల్‌లో అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఈ అక్రమ కట్టడాల వెనుక టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్ర కీలకంగా ఉందని ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ఇస్తే ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేసినా వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తారని వారిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. తాజాగా వికారాబాద్ పట్టణంలోని నడిబొడ్డున టెలిఫోన్ ఎక్చైజ్ ప్రధాన రోడ్డుకు బాలాజీ తారాచంద్ స్వీట్ హౌజ్ భవనంలో అదనంగా ఒక ఫ్లోర్, ప్రధాన రోడ్డు వైపు లిఫ్ట్‌కు నిర్మాణం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నిర్మాణాలకు సంబందించి సరైన అనుమతులు లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారి వేణుగోపాల్‌ను వివరణ కోరగా.. ఈ నిర్మాణాలకు మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు లేవని, ఇటీవల తమ సిబ్బంది అక్కడ జరిగే పనులను ఆపివేశారని సమాదానం ఇచ్చిరు. కాగా మున్సిపల్ అధికారులు పనులు ఆపివేసినప్పటికి అక్కడ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావడం గ వ ం నార్హం. ప్ర ధాన రోడ్డులోనే దర్జాగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాల కొనసాగుతునప్పటికి మున్సిపల్ అధికారులు మౌనం వహించడంతో పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఇది ఇలా ఉండగా ఆ ప్రాంతంలో రోజుకు వేలాధిగా వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటా రని ఇలా ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తే ఇతరులకు ఇబ్బందికలిగే ఆస్కారం ఉందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలను ఆపేయాలని కోరుతున్నారు.



ప్రధాన రోడ్డు వైపు లిఫ్ట్‌కు నిర్మాణం



బాలాజీ తారాచంద్ స్వీట్ హౌజ్ భవనం

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన నాయకులు



కందుకూరు, మేజర్ న్యూస్ ( మార్చి 11): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కందుకూరు మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. సోమవారం బీఆర్ఎస్ భవన్ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ములుగు, భూపాలపల్లి గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేష్ నాయక్, కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకలు ప్రవీణ్ నాయక్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ నాయక్, గణేష్ నాయక్‌లు కలిసారు.

## పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

**● ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్11): నేటి నుండి ప్రారంభం అయ్యే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజులపాటు కఠినంగా ఉపవాస దీక్షలు పాటిస్తూ, ప్రార్థనలు చేసి దైవచింతనలో గడపటం గొప్ప విషయం అన్నారు. దైవభక్తి, క్రమశిక్షణ, ధార్మిక చింతనల కలయికే కాక రంజాన్ మాసం పేదలకు అండగా ఉండాలని గొప్ప సందేశం ఇస్తుందన్నారు. ఉపవాసం ఉండి పేదల ఆకలి బాధలు తెలుసుకొని ఫిత్రా, జాకత్‌లతో తమకు ఉన్న దాంట్లో ధాన ధర్మాలు చేసే గొప్ప ధార్మిక మాసంగా రంజాన్ నెల ఉంటుందన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులు రంజాన్ మాసాన్ని ఆనందంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

## రైతులకు అండగా నమో డ్రోన్ దీదీ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి



నమో డ్రోన్ దీదీ న్ని రైతులకు అందజేస్తున్న బీజేపీ నాయకులు

మహేశ్వరం , మేజర్ న్యూస్ (మర్చి 11):

రైతులకు అండగా నమో డ్రోన్ దీదీని రైతులకు ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి అందజేశారు.సోమవారం మండలం లోని మాణిక్యమ్మగూడ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ లు పాల్గొన్ని మాట్లాడుతూ ...మోడీ ప్రధాని అయిన తర్వాత రైతుల కోసం అనేక రకాల కొత్త పథకాలు తీసుకొచ్చారు దానిలో భాగంగా ఈరోజు నిర్వహించిన నమో డ్రోన్ దీదీ కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా 1,000 డ్రోన్ లను ఉచితంగా మహిళా రైతులకు అందించడం జరిగింది.

ఛిదీని యొక్క ఉద్దేశం మహిళాలో స్వయం ప్రతిపత్తి కల్పించడం, మహిళలను చైతన్యవంతం చేయడం కోసం ఈ కార్య క్రమం చేయడం జరుగుతుంది. అంతే కాదు దీని యొక్క లక్ష్యం దేశంలో ఉన్న ఒక కోటి మంది రైతులకు అందించడమే నరేంద్ర మోడీ ప్రభుత్వం యొక్క లక్ష్యం అని చెప్పారు, ఈ యొక్క డ్రోన్ ల ద్వారా ఎరువుల వితరాణ సులభం గా ఉంటుంది సమయం కూడా తక్కువగా అవుతుంది అని చెప్పారు. అనంతరం డ్రోన్ నేర్చుకున్న మహిళలకు ఉచిత డ్రోన్ లను మరియు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్య క్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచి చంద్రయ్య గౌడ్, ఎంపీటీసీ అనిత నాయక్, కోరమండల్, ఇఫ్కో, పిపిఎఫ్ కంపెనీ యాజమాన్యలు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ముగిసిన కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

- క్షేత్ర దిగ్బలి నిర్వహించిన వేద విద్యార్థులు
- శ్రీ రామ లింగేశ్వరుడు మహి మాన్వితుడు
- కోరిన కోర్కెలు తీర్చును
- మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి



స్వామి వారి ఆశీస్సులు తీసు కుంటున్న మాజీ మంత్రి మల్లారెడ్డి



పూర్ణాహుతిలో పాల్గొన్న మాజీ మంత్రి,ఆలయ ఛైర్మన్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర, మేజర్ న్యూస్ (మార్చి, 11): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన కీసరగుట్టలో ఆరు రోజులపాటు జరిగిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్ర స్వాహాకార హోమం, మహా పూర్ణాహుతితో వేద పండితుల వేద ఆశీర్వచనంతో ముగిసా యి. ఈ నెల 6న, పుణ్యాహ వచననం ద్వారా సర్వ దేవతలను ఆహ్వానిస్తూ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేసిన వేద పండితులు,11న, సోమవారం చివరి రోజు సర్వ దేవతలను సంతృప్తి పరుస్తూ పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆగమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాగశాలలో కలశ రూపంలోకి స్వామి వారిని ఆవాహన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆ కలశాలలోని పవిత్ర జలాలను భక్తులపై చల్లి స్వామి వారి ఆశీస్సులు అందజేశారు. అంతకు ముందు బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజలలో పునీత మైన పవిత్ర క్షేత్రంలోకి ఎలాంటి దుష్ట శక్తలు ప్రవేశించ కుండా వేద విద్యార్థులు క్షేత్రదిగ్బలి నిర్వహించారు. లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ.. నిర్వహించిన బ్రహ్మోత్సవాలు విజ యవంతం అయ్యాయని ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలు వైదిక కార్యక్రమాల సర్వోపద్రష్ట టీటీడీ వేద పాఠశాల శైవ ఆగమశాస్త్ర పండితులు పుల్లేటికుర్తి గణపతిశర్మ, ఆలయ వేద పండితులు మూర్తి సత్యనారాయణ శర్మ ప్రకటించారు.వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలతో పండిత సన్మానం గావించారు.

**కీసర శ్రీ రామ లింగేశ్వరుడు మహి మాన్వితుడు**
**: మాజీ మంత్రి చామకూర మల్లా రెడ్డి**

కీసర గుట్ట శ్రీ రామ లింగేశ్వరుడు మహి మాన్వితుడని,కోరిన కోర్కెలు తప్పకుండా నెరవేరుస్తాడాని అన్నారు.

కీసర గుట్ట బ్రహ్మోత్సవాలు ముగింపు రోజున వేద పండితులు నిర్వహించే పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని స్వామి ఆశీర్వచనాలు స్వీకరించారు.ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని,అలాగే స్వామివారి కృప తో ప్రతి ఏటా వర్షాలు పడి, పాడి పంటల తో జిల్లాలోని రైతులను,ప్రజలను చల్లంగా చూడాలని స్వామి వారిని కోరారు. ఈ సారి బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వ తరపున సంక్షేమ పథకాల ప్రదర్శన శాలలు,ఆట పోటీలు ఏర్పాటు చేయకపోవడం ఒకరకంగా ఉత్సాహవంతులను,భక్తులను నిరాశ పరచిందని అన్నారు.పంచాయతీ, మున్సిపల్ కార్మికులు 24 గంటలు పనిచేయడం ఎంతో అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు.నిరంతరం అన్ని శాఖల అధికారులు పూర్తిగా లీనమై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, ఆహ్లాదకరమైన వాతవరణము లో జాతరను దిగ్విజయం చేసినందుకు ముఖ్యంగా పారిశుద్ధ్య, పోలీసు సిబ్బందిని, అధికారులను అభినందించారు.అలాగే బ్రహ్మోత్సవాల చివరి రోజు పరిసర ప్రాంతాలతో పాటు, నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని అభిషేక సేవలో పాల్గొన్నారు. ఆల య చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఇఓ నరేందర్, వంశ పారంపర్య ధర్మకర్తలు,ధర్మ కర్త మండలి సభ్యులు,అధికారులు పూర్ణాహుతిలో పాల్గొన్నారు.







# రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఆర్టీసీ డిపోల ఎదుట పాలాభిషేకంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, వజ్రేష్ యాదవ్





శామీర్ పేట మేజర్ న్యూస్ ( మార్చి11) : కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల కు 21% ఫిట్ మెంట్ అమలు చేయాలని నిర్ణయించడంతో సోమవారం రోజు హకింపేట్ బస్ డిపో ఎదుట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా, బి సి వెల్ఫేర్ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. హకీంపేట డిపో వద్ద జరిగిన పాలాభిషేకం కార్యక్రమాలలో నియోజకవర్గ ఇంఛార్జిలు తోటకూర వజ్రేష్ యాదవ్, బండి రమేష్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డిపాల్గొన్నా రు. పాలాభిషేకం చేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా నేరవేరస్తుందనడానికి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ఫిట్ మెంటే ఉదాహరణ సంవత్సరానికి సుమారు 418 కోట్ల రూపాయల అదనపు భారం ఖజానా పై పడుతున్నా వెనుకంజ వేయని గొప్ప మనసున్న ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని 53,071 మంది ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఒక్క ఆర్టీసీ కార్మికు లు మాత్రమే కాదు రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ తక్షణ కర్తవ్యం అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను రాచి రంపాన పెట్టిం దని వారి ప్రావిడెంట్ ఫండ్‌ను కూడా వాడుకుని, బాండ్స్ విషయంలో కూడా ఇబ్బందులు గురి చేసిందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ కార్మికు లు సమ్మె చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని కొంతమంది కార్మికుల చావుకు కూడా కారణం అయిందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించి వారికి మిగతా ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే జీతభత్యాలు, అన్ని రకా ల వసతులు సమకూర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపా రు. ఈ కార్యక్రమాలలో మేడ్చల్ పరిధిలోని బ్లాక్, గ్రామ మండల, వార్డు, మున్సిపల్, డివిజన్, కార్పొరేషన్‌ల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలలో శాంతి భద్రతలు పెంపొందించడానికి పోలీసు కవాతు : ఎస్‌హెచ్‌ఓ రాజు వర్మ



పోలీసు కవాతులో ఎస్ హెచ్‌ఓ రాజు వర్మ, ఎస్ఐలు.

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ ( మార్చి 11) : పోలీసు కవాతు ప్రజలలో శాంతి భద్రతలు పెంపొందించడానికి దోహద పడుతుందని పోచారం ఐటి కారిడార్ ఎస్ హెచ్ ఓ రాజు వర్మ తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలలో శాంతి భద్రతలు పెంపొందించడానికి రాచకొండ పోలీస్ కమిషనర్ పిలుపు మేరకు పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో సోమవారం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సామ రస్యంగా జరపుకోవడంలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి దృష్టిపై స్టెరాయిడ్ ప్రేరిత

# గ్లాకోమా ప్రభావంపై అవగాహన

### - గ్లాకోమా అవేర్‌నెస్ వాక్‌ను ప్రారంభించిన సినీ నటి నిహారిక కొణిదెల - ప్రపంచ గ్లాకోమా వీక్ మార్చి 10 నుంచి 16వ తేదీ వరకు - ముందస్తు గుర్తింపుతో దృ్యష్టి నష్టాన్ని అరికట్టవచ్చు

హైదరాబాద్, మేజర్ న్యూస్ : కంటి దృ్యష్టిపై స్టెరాయిడ్ ప్రేరిత గ్లాకోమా ప్రభావాన్ని వివరించేందుకు తలపెట్టిన గ్లాకోమా అవేర్‌నెస్ వాక్ ను బంజారాహిల్స్ లోని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ దగ్గర సినీ నటి నిహారిక కొణిదెల జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్లాకోమాపై ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వైద్యులు, వైద్య నిపుణులు చేస్తున్న కృ్యషిని అభినందించారు. కంటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ సిద్ధార్థ దీక్షిత్ మాట్లాడుతూ ఈనెల 10 నుంచి 16వ తేదీ వరకు ప్రపంచ గ్లాకోమా వీక్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్టెరాయిడ్ నిశ్శబ్దంగా కంటి దృ్యష్టిపై ప్రభావం చూపుతుందన్నారు. గ్లాకోమా అనేది కంటి పీడనం పెరగడంతో కలిగే కంటి సమస్య అన్నారు. ఇది ఆప్టిక్ నరాలు దెబ్బతినడం ద్వారా అంధత్వానికి దారితీస్తుందన్నారు. దృ్యష్టిని నష్టపోవడానికి అత్యంత సాధారణ కారణమన్నారు. 2040 నాటికి గ్లాకోమాతో బాధపడుతున్న రోగుల సంఖ్య 76 మిలియన్ల నుంచి 111.8 మిలియన్లకు పెరుగుతుందని అంచనాలు ఉన్నాయన్నారు. వీరిలో ఎక్కువ మంది ఆఫ్రికా, ఆసియాలో నివసిస్తున్నారని పేర్కొన్నారు. గ్లాకోమాను ముందుగా గుర్తించేందుకు వార్షిక కంటి పరీక్ష తప్పనిసరన్నారు. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఈ వీక్ నిర్వహిస్తున్నామని తెలిపారు.వరల్డ్ గ్లాకోమా వీక్ (డబ్ల్యుజీడబ్ల్యు) అనేది వరల్డ్ గ్లాకోమా అసోసియేషన్ (డబ్ల్యుజీఏ), వరల్డ్ గ్లాకోమా పేషెంట్స్ అసోసియేషన్ (డబ్ల్యుజీపీఏ) ఉమ్మడిగా చేస్తున్నాయన్నారు. ఈ ఏడాది స్టెరాయిడ్ ప్రేరిత గ్లాకోమాపై దృ్యష్టి పెట్టిందన్నారు. ఉబ్బసం, కీళ్లనొప్పులు, కంటి అలెర్జీలు తదితర వావు సంబంధిత పరిస్థితులకు చికిత్స చేయడానికి స్టెరాయిడ్లు ఉపయోగిస్తారన్నారు. ఇవి అధికంగ అయినప్పుడు కంటి ఆరోగ్యంపై ప్రభావం పడుతుందన్నారు. ఎక్కువ కాలం స్టెరాయిడ్స్ ఉపయోగిస్తే స్టెరాయిడ్ ప్రేరిత గ్లాకోమాకు దారి తీస్తుందన్నారు. ఇది కంటి లోపల ఒత్తిడిని పెంచుతుందని పేర్కొన్నారు. దృ్యష్టిని కోల్పోయేలా చేస్తుందన్నారు.ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రచురించిన ఒక అధ్యయనంలో కంటి అలెర్జీ ఉన్న 4062 మంది పిల్లలలో 2.2 శాతం మందికి స్టెరాయిడ్ ప్రేరిత గ్లాకోమా ఉందన్నారు.

# మహిళా శక్తితో ఏదైనా సాధ్యం

## -ముద్ర వెంచర్స్ ఫౌండర్ స్వాతి రెడ్డి గుణుపాటి

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, అచంచలమైన అంకితభావం ద్వారా, మన సమాజ నిర్మాణంలో దోహదపడే అద్భుతమైన మహిళలకు నేను హృ్యాదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాననీ ముద్ర వెంచర్స్ ఫౌండర్ స్వాతి రెడ్డి గుణుపాటి పేర్కొన్నారు. భారతదేశంలోని దాదాపు 30,000 యాక్టివ్ డిజిటల్ స్టార్టప్‌లలో 18% మహిళా వ్యవస్థాపకులు లేదా సహ-వ్యవస్థాపకులచే నాయకత్వం వహిస్తున్నాయని గుర్తించడం చాలా ముఖ్యం, ఇది ప్రాతినిధ్యం పెరగ వలసిన అవసరాన్ని తెలియజేస్తుంది.అలాగే, గత సంవత్సరంలో, మేము మహిళా ఉపాధిలో గణనీయమైన పెరుగుదలను చూశాము, ఇది 52.8%కి చేరుకుంది. ఇది లింగ అంతరాన్ని తగ్గించింది. మహిళలు నిర్వహించే అనేక సంస్థలతో సన్నిహితంగా పని చేస్తూ, మా పరిశ్రమకు, మన సమాజానికి వారు చేసిన విశేషమైన సహకారాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను.

## పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలు

### ఆమనగల్లు ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 11 )నెహ్రూ యువజన కేంద్రం రంగారెడ్డి జిల్లా వారి ద్వారా ఆమనగల్లు మండలంలో యువతి యువకులకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఆమనగల్లు ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్ తెలిపారు. ఈనెల 12.03.2024. ఉదయం 8:30 గంటలకు ఆమనగల్లు జూనియర్ కళాశాల మైదానం నందు మహిళాలు యువకులు 18 నుండి 30 సంవత్సరముల లోపు ఉన్నవారికి 500 రన్నింగ్ రేస్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యువతి యువకులకు వాలీబాల్, కోకో, లేదా క్యారమ్స్ క్రీడలు జిల్లా ప్రజా పరిషత్ బాలుర పాఠశాల ఆమనగల్లు యందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 12న ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బస్టాండ్ పాఠశాలలో ఆనంద్ లేదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు నందు పనిచేయుచున్న స్కూల్ అసిస్టెంట్ శ్రీధర్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.క్రీడలు మధ్యాహ్నం రెండు గంటల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర నందు ప్రారంభమవుతాయని మండలంలోని అందరూ యువతి యువకులు విద్యార్థిని విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## బిఎంసిలోని వెంకటాపూర్ 14వ డివిజన్లో క్రికెట్ పోటీలు



బాలాపూర్ మెజర్ న్యూస్ ( మార్చి 11): ఈ నెల 9, 10వ తేదీ లలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వెంకటాపూర్ 14వ వార్డు వికాస్ సెక్షన్ కాలనీలో ప్రీమియం లీగ్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభం. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ వికాస సెక్షన్ కాలనీలో ప్రీమియం లీగ్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభించి, ఈ మ్యాచ్ కి పాన్సర్ దండు గణేష్ ముదిరాజ్ మాజీ కౌన్సిలర్ ఈ ఆటలో నాలుగు టీములు పాల్గొని ఏడు మ్యాచ్లు ఆడడం జరిగిందన్నారు. ఫైనల్ లో విన్నర్ టీం కెప్టెన్ మధు వాయిస్ క్యాపిటల్ మస్కూరి రోహిత్ కప్పుతో పాటు పదివేల రూపాయల నగదు బహుమతి గెలుచుకున్నారు. రన్నర్ టీం కెప్టెన్ విష్ణు రాజు వైస్ కెప్టెన్ జగన్ 5 వేల రూపాయలతో పాటు కప్పు తీసుకున్నారు. ఆర్గనైజర్లు మస్కూరి రాజేష్ రోహిత్ మల్లేష్ జగన్ విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండు గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... యువత చెడుదారులకు వెళ్లకుండా క్రీడలలో పాల్గొని గ్రామానికి మున్సిపాలిటీలకు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. సెలవు దినాలలో యువత క్రీడలలో పాల్గొనడం వల్ల వారికి మానసికంగా ఒత్తిడి లేకుండా ఉంటుందని ఆరోగ్య సమస్యలు లేకుండా శరీరం సహకరిస్తుంది కాబట్టి క్రీడల కోసం సమయాన్ని కేటాయించాలని యువతకు తెలిపారు. వారికి కావలసిన సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ మేము ముందు ఉంటామని ఆయన అన్నారు. గెలిచిన వారికి నగదు కప్స్ గోల్డ్ మెడల్స్ దండుగణేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోరాడు వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వరికుప్పల వెంకటేష్, కుంచేటి సాయిరాం, సోషల్ మీడియా ఇన్చార్జి సాంబశివ, కడారి పెద్దయ్య, మస్కూరి సుధాకర్, మోరా కృష్ణ, కుక్కల సదానందం, భాస్కర్, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మతి స్థిమితం కోల్పోయిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగింత



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి ): మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో మతిస్థిమితం లేని వ్యక్తిని చేరదీసి ఆరోగ్యం బాగు చేసి తర్వాత కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన నిర్వాహకులు గట్టుగిరి. మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి పేరు బందిలి కుమారస్వామి (44) బండి వాళ్ళ గ్రామం, మాధవరం మండలం, చిత్తూరు జిల్లా వాస్తవ్యులు ఇతను మతిస్థిమితం సరిగా లేకపోవడంతో చిత్తూరులో రైలు ఎక్కి కాచిగూడ రైల్వే స్టేషన్ లో దిగాడు. అలాగే రోడ్లపై తిరుగుతూ గత ఐదు రోజుల క్రితం బాలాపూర్ మండలం నాదర్గుల్ గ్రామంలో ఉన్న వంశీధర్ స్కూల్ లోకి వెళ్లి స్కూల్ యజమాన్యాన్ని ఇబ్బంది పెట్టడంతో వారు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ వారు ఇట్టి విషయం మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి తెలియజేయడంతో వెంటనే కుమారస్వామిని ఆశ్రమానికి తీసుకువచ్చి ఆశ్రయం కల్పించడం జరిగింది. మూడు రోజులు పౌష్టికాహారం మెరుగైన వైద్యం అందిన తర్వాత మానసిక స్థితి కుదుటపడి అతని అడ్రస్ చెప్పడం జరిగిందని తెలిపారు. గత రెండు రోజుల క్రితం అడ్రస్ చెప్పడంతో కుమారస్వామి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి గట్టిగిరి మానవత్వం చాటుకున్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి. సోమవారం నాడు కుమారస్వామి కుటుంబ సభ్యులు మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి వచ్చి అతడిని చూసి సంతోషపడ్డారు, ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ కృష్ణ సమక్షంలో కుమారస్వామి తన కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ మాట్లాడుతూ... సొంత తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజుల్లో గిరి లాంటి వ్యక్తులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషం అని అన్నారు. కుమారస్వామిని క్షేమంగా తమకు అప్పగించిన మాతృదేవోభవ అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## మహిళా అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్11):మూడు నెలల క్రితం పెళ్లయిన మహిళా అదృశ్యం అయినా సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ మామిడిపల్లి గ్రామం అంగన్వాడి స్కూల్ దగ్గర నివాసం ఉంటున్న పల్స లావణ్య, దర్శన్ భార్యాభర్తలకు ఇద్దరు కుమార్తెలు,ఇద్దరు కొడుకులు ఉన్నారు.లావణ్య పెద్ద కుమార్తె ఆకాంక్ష 20 సంవత్సరాలు. మూడు నెలల క్రితం 30 సంవత్సరాల మెతుకుపల్లి సంతోష్ తో వివాహం జరిగింది.20 రోజుల క్రితం సంతోష్,ఆకాంక్షల మధ్య వైవాహిక జీవితం గురించి గొడవపడ్డారు.గత నెల 27న లావణ్య కూతురు ఆకాంక్ష తన ఇంటికి వచ్చింది. ఈనెల 9న సుమారు 5గంటల సమయంలో ఆమె అల్లుడు సంతోష్ ఇంటికి వచ్చి తన కుమార్తెను తనతో కలిసి తమ ఇంటికి రమ్మని కోరగా,తన కుమార్తె అతనితో వెళ్లనని చెప్పింది.ఈ విషయంపై ఈనెల 11న పెద్దలను తీసుకువస్తానని చెప్పి సంతోష్ అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.ఆదివారం 10న లావణ్య పనికి వెళ్లగా, ఆమె కుమార్తె ఆకాంక్ష,ఆమె కుమారుడు ఇంట్లో ఉన్నారు. సుమారు 11 గంటల సమయంలో ఆమె కుమారుడు స్నానానికి వెళ్లి వచ్చి చూసేసరికి తన సోదరి ఇంట్లో కనిపించలేదు. ఈ విషయంపై తన తల్లి స్వప్నకు సమాచారం అందించాడు. దీంతో ఆమె తన కూతురి గురించి చుటు పక్కల ప్రాంతాల్లో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు.కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని లావణ్య కుటుంబ సభ్యులు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కలెక్టర్‌కు వినతి

ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 11): మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని పట్నం కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ 16మంది కౌన్సిలర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి అవినీతి అక్రమాలకు ఏకపక్ష నిర్ణయాలకు పాల్పడుతూ మున్సిపల్ అభివృాఎద్ధి నిరోధకులుగా, మున్సిపల్ పరిధిలో ఉన్న పార్కు స్థలాలని కబ్జా చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని కౌన్సిలర్లు ఆరోపించారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో చైర్మన్ కప్పరి స్రవంతి, భర్తకి జగన్, యాచారం సుజాత, మంద సుధాకర్, ఎండి సుల్తాన్, పంది శంకరయ్య, రమావత్ మోహన్ కృాఎష్ణ, ఆకుల మమత, ఈర్లపల్లి సునీత, నరాల విశాల, ఇందిరాల రమేష్, చేరుకొని బాలరాజు, నీలం శ్వేత, బర్ల మంగా, ఎండి సుల్తానా బేగం, నీలం బాను లు ఉన్నారు.

## ఎస్‌బీఐ చైర్మెన్‌పై చర్యలు తీసుకోవాలి

### సీపీఎం పార్టీ నాయకుల డిమాండ్




గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11) : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి వివిధ సంస్థలు, అనేక మార్గాల్లో వచ్చిన బాండ్ వివరాలు, లెక్కలు తెలియజేయడానికి నాలుగు నెలల సమయాన్ని ఎస్‌బీఐ బ్యాంకు అడగడం సరైన పద్ధతి కాదని సీపీఎం పార్టీ గండిపేట్ మండల కమిటీ నాయకులు డి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. గండిపేట్ మండలం నార్సింగి ఎస్‌బీఐ బ్యాంకు ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డి.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీకి సంబంధించిన వివరాలు ఇవ్వమని అడుగగా ఎస్‌బీఐ చైర్మెన్ ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఎస్‌బీఐ బ్యాంకు ప్రజల బ్యాంకు తప్ప మోడీ బ్యాంకు కాదన్నారు. వెంటనే వివరాలు ఇవ్వకపోతే రాబోయే రోజుల్లో మరింత ఆందోళన, పోరాటాలు చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ఎస్.జనార్దన్‌రెడ్డి, మైపాల్ యాదవ్, హైమద్ సునీల్, శ్రీకాంత్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలి

### రాష్ట్ర కన్వీనర్ కందాళ బల దేవ్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 11): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగే విష్ణువర్ధన్ అధ్యక్షతన హయత్ నగర్ లో జరిగిన సభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఫోరం రాష్ట్ర కన్వీనర్ కందాళ బలదేవ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కందాల బలదేవ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం తొందరగా ఏర్పాటు చేసి ఉద్యమకారులందరిని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆరోగ్యారెంటీలల్లో ఉద్యమకారులు అందరికీ 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చేందుకు హామీ ఇచ్చినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృా ఎతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా ఎఫ్ఐఆర్ నమోదు కాని వారికి కూడా 250 గల ఇంటి స్థలాన్ని ఉద్యమకారులందరికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## అక్రమ ఇసుక ఫిల్టరు నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 11) : మండల పరిదిలోని పడకల్ గ్రామ సమీపంలోని వాగులో కేశంపేట్ మండలం చౌలపల్లి గ్రామానికి చెందిన గడికే అంజనేయులు అనే వ్యక్తి గత కొంత కాలంగా అక్రమంగా ఇసుక ఫిల్టర్ ఏర్పాటుచేసి వివిధ ప్రాంతాలకు సరఫరాచేస్తున్నారన్న సమాచారంతో తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ ఆదేశాల మెరకు పోలీస్ సిబ్బంది అక్రమ ఫిల్టర్ ప్రదేశానికి చేరుకోగా అక్కడే అక్రమ ఫిల్టర్ నిర్వహిస్తున్న అంజనేయులును అదుపులోకి తీసుకొని జేసిబి, ట్రాక్టర్ ఇంజన్, ఇరవై టన్నుల ఇసుక మొత్తం ప్రార్టిని పోలీస్ వారు స్వాదినం చేసుకొని అంజనేయులపై కేసు నమోదుచేయడం జరిగిందని తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ మండలం ఎవరైనా అక్రమంగా ఇసుక ఫిల్టర్లు నడిపినా, అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహించినా చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అవమానం

- రెడ్డి రాజకీయాలను మానుకోవాలి - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంలో దళితులకు అన్యాయం
- బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మండల గోపాల్ ఖండన



యాచారం మేజర్ న్యూస్( మార్చి 11): తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్కను యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయములో స్థానం కల్పించకపోవడం దురదృష్టకరమని బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మండల గోపాలు ఖండించారు. సోమవారం అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను మానుకోవాలని ఆయన వాక్యాన్ని ఇచ్చారు. యాదాద్రి జిల్లాలో లక్ష్మీనరసింహస్వామి కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి. ఉత్తంకుమార్ రెడ్డిలు కుర్చీలో కూర్చోవడం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను నేల పై కూర్చోబెట్టడం ఆయన తప్పు పట్టారు. దేవాలయాల్లో దళితులు మంత్రులైన కులం అహంకారంతో రెడ్డిలు కుల రాజకీయాలు చేయడం ఆయన తప్పు పట్టారు. ఇందిరమ్మ రాజ్యంలో దళితులకు అన్యాయం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. దళితులపై అన్యాయం చేసిన ముఖ్యమంత్రి మంత్రులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల దళితులను చైతన్యం చేసి ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అదనపు నిధులు మంజూరు చేయాలి

## -ఎమ్మెల్యేకు ఎన్ఎస్యుఐ వినతి

ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 11): అదనపు నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించాలని నియోజకవర్గం ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు నందకిషోర్ సోమవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం సమీపంలో అర్ధాంతరంగా ఆగిపోయిన డిగ్రీ కళాశాల భవనం నిర్మాణ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అదనపు నిధులు మంజూరు చేసి వచ్చే విద్యా సంవత్సరం వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల భవనం లేక నిరుపేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకై అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడానికి డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తిచేసి కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.



# జేమ్స్ డైసన్ అవార్డు- 2024కు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ విద్యార్థి డిజైన్ ఇంజినీరింగ్ పోటీ ది జేమ్స్ డైసన్ అవార్డ్ కు,జేమ్స్ డైసన్ ఫౌండేషన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఇది వాస్తవికప్రపంచ సమస్యను పరిష్కరించే సరికొత్త ఆవిష్కరణల కోసం పోటీని నిర్వహిస్తోంది. యువ ఆవిష్కర్తల ఆలోచనలు ప్రపంచంపై ప్రభావాన్ని చూపిస్తాయి. అన్ని ఇంజనీరింగ్ డిజైన్ రంగానికి చెందిన విద్యార్థులు ,ఇటీవలే పట్టభద్రులైన విద్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. క్యాన్సర్ నిర్ధారణ నుంచి ప్రకృతి వైపరీత్యాల వరకు ప్రపంచ సమస్యలను పరిష్కరించే ప్రతిష్టాత్మక డిజైన్లను పోటీకి పంపించుకునేందుకు అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ సుస్థిరతను చూపించిన గత విజేతలలో యుద్ధ ప్రాంతాల నుంచి క్షతగాత్రు లను రక్షించేందుకు,ముంజేతిని కదిలించేందుకు వైకల్య సమస్యలు ఉన్న వ్యక్తుల కోసం రూపొందిం చిన కంప్యూటర్ ను, హ్యాండ్స్-ఫ్రీ నియంత్రణను పొందేందుకు తల కదలిక ఆధారిత మౌస్ తయారు చేసిన వారు ఉన్నారు. ఈ పోటీలను 2005లో ప్రారంభించగా, ఇప్పుడు ఃl మిలియన్ కన్నా ఎక్కువ ప్రైజ్ మనీని 400 మంది యువ ఆవిష్కర్తలకు వితరణ చేసి మద్దతు ఇచ్చింది. గత ప్రపంచ విజేతలలో మూడింట రెండు వంతుల కన్నా ఎక్కువ మంది తమ ఆలోచనలకు వ్యాపార రూపాన్ని అందించారు. అంతర్జాతీయ విజేత గ్లోబల్ సస్టైన బిలిటీ విజేత వారి తదుపరి కార్యాచరణలకు మద్దతుగా రూ. 30 లక్షలు అందుకుంటారు. కాగా, అవార్డులను ప్రదానం చేస్తున్న 30 దేశాలలో ప్రతి జాతీయ విజేతకు రూ. 5 లక్షలు అందిస్తారు. వ్యవస్థాపకుడు చీఫ్ ఇంజనీర్ సర్ జేమ్స్ డైసన్ మాట్లాడుతూ,ప్రపంచానికి ఎక్కువ మంది వ్యక్తులు అవసరం- సమస్య-పరిష్కారాలు, మన కాలంలోని సమస్యలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్న గ్రాండ్స్టాండర్లు కాదు.ప్రతి ఏటా జేమ్స్డైసన్ అవార్డు యువకులకు వారి వైద్య పర్యావరణ ఆవిష్కరణలతో పాటు మరెన్నింటికో వేదికను అందిస్తోంది. ప్రజల జీవితాలను మెరుగుపరచడం లో సహాయపడే తెలివైన ఇంజనీరింగ్ సూత్రాల అనువర్తనమైనా పురోగతికి దారితీసే వారి తప్పు ఆలోచనఅయినా అన్నింటికీ అండగా నిలుస్తోంది. ఈ ఏడాది అవార్డు ఎలాంటి కొత్త ఆవిష్కరణలను తెస్తుందో చూడాలని నేను ఎదురు చూస్తున్నాను! అని పేర్కొ న్నారు.

చక్కని దరఖాస్తు అంటే ఏమిటి?: అత్యుత్తమ ఆవిష్కరణలు మన భూగోళంపై ప్రభావాన్ని చూపించే వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరిస్తాయి. వారు స్పష్టమైన, తెలివైన పరిష్కారాలను అందిస్తారు. విజయవంతమైన గత విజేత, ప్రవీణ్ కుమార్, చెన్నైకి చెందిన ఇంజనీర్.అతని ఏకైక ఆవిష్కరణ మౌస్వేర్ కోసం - ఎగువ అవయవాల వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం రూపొందించబడిన కదలిక-ఆధారిత సాంకేతికత. తల కదలికల శక్తిని ఉపయోగించడం ద్వారా,ఈ సాంకేతికత స్మార్ట్ పరికరాలనియంత్రణ ను అనుమతిస్తుంది. వ్యక్తులు డిజిటల్ పరికరాల తో శ్రమ రహితంగా పరస్పరం వ్యవహరించేలా చేస్తుంది.అవార్డును గెలుచుకోవడం పై మౌస్వేర్ ఆవిష్కర్త ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, వైకల్యాలున్న వ్యక్తుల కోసం అడ్డంకులను ఛేదించి,డిజిటల్గా స్వతంత్రంగా మారడానికి వారిని శక్తివంతం చేయాలనే కోరికతో మౌస్వేర్ పుట్టింది. జేమ్స్ డైసన్ అవార్డును గెలుచుకోవడం ఒక గొప్ప గౌరవం.ఇది మా లక్ష్యాన్ని అత్యుత్తమం గా ముందుకు నడిపిస్తుంది.ఇది మా శ్రమను ధృవీకరించడమే కాకుండా మౌస్వేర్ సామర్థ్యాన్ని ఇతరులకు అందించేందుకు మాకు ప్రపంచ వేదికను కూడా అందిస్తుంది. ఈ గుర్తింపుతో, మా పరిధిని విస్తరించాలని, ప్రపంచవ్యాప్తంగా సాధ్యమైనంత ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావాలని మేము కోరుకుంటున్నామని తెలిపారు. మౌసెవర్ అనేది ఎగువ అవయవ వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం రూపొందించబడిన కదలిక-ఆధారిత సాంకేతికత.తల కదలికల శక్తిని ఉపయోగించడం ద్వారా, ఈ సాంకేతికత స్మార్ట్ పరికరాల నియంత్రణను అనుమతిస్తుంది. ఆ వ్యక్తులు డిజిటల్ పరికరాలతో శ్రమరహితంగా పరస్పరం వ్యవహరించేలా చేస్తుంది.ప్రైజ్ మనీ మారకపు రేటుకు లోబడి ఉంటుంది, వివిధ విభాగాల్లో నిపుణులైన డైసన్ ఇంజనీర్ల బృందం జాతీయ విజేతలు, రన్నరప్ల గ్లోబల్ టాప్ 20కి ఎంపిక చేయబడతారు.

## ఇంటి నిర్మాణానికి జడ్పీటీసి ఉప్పల వెంకటేష్ సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 11) : ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో బాగంగా మండల కేంద్రానికి చెందిన మకాని మాణేమ్మ ఇంటి నిర్మాణాకి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మీషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, స్థానిక జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సిమెంట్, ఇప్పించడం జరిగింది. తమ ఇంటి నిర్మాణానికి సహకరించి చేయూత అందించిన ఉప్పల వెంకటేష్‌కు ఈ సందర్భంగా మణేమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, రవికుమార్, ఈశ్వర్, నరసింహ, వెంకటేష్ యాదవ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరమార్శించిన డోకూరి ప్రభాకర్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 11) : మండల పరిదిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శానముని చెన్నయ్య సోమవారం మృతి చెందగా చెన్నయ్య మృతి విషయం తెలుసుకొన్న మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి సంతాపం తెలియజేస్తూ బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా 3వేల రూపాయలు, జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి 2వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సప్పిడి రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాదయ్య, ఎన్నేడ్ల చంద్రారెడ్డి, అనంతరెడ్డి, నీలం నరసింహ, ఎన్నేడ్ల మాధవరెడ్డి, సిరుగని శ్రీనివాసులు, ఎన్నేడ్ల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్లాటినమ్ జ్యువెలరీ ట్రెండ్‌లను బుక్‌మార్క్ చేయండి

హైదరాబాద్, మేజర్ న్యూస్: వసంత కాలం ప్రారంభం కావడంతో, రన్‌వేలను మురిపించిన ఆభరణాల ట్రెండ్‌లతో స్టైల్ గేమ్‌ను నూతన శిఖరాలకు తీసుకెళ్లాల్సిన సమయం ఆసన్నమైంది! 2024 అంతా ఈ కొత్త స్టైల్ ట్రెండ్‌లతో ప్రయోగాలు చేయడం తో పాటుగా మీ ఆభరణాలను ముఖ్య ఆకర్షణగా మారుస్తుంది! ఈ సంవత్సరం ఆభరణాలు కేవలం మీ అందాన్ని ద్విగుణీకృతం చేయటం లేదా అనుసరించడం మాత్రమే కాదు, మీ మానసిక స్థితిని వ్యక్తీకరించడానికి, మీ మధుర క్షణాలను గుర్తించడానికి మరియు ప్రతి ఒక్కరూ తల తిప్పి చూసేలా స్టేట్మెంట్ రూపొందించడానికి ఆ ట్రెండ్‌ను స్వీకరించడం గురించి ఉంటుంది.పిజిఐ ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా మహిళల ఆభరణాల ధోరణులు నిజంగా అభివృద్ధి చెందాయి, తమ జీవనశైలికి అనుగుణంగా మరియు తమ వ్యక్తిత్వానికి కొనసాగింపుగా ఉపయోగపడే సమకాలీన డిజైన్‌లను కోరుకునే ఆధునిక మహిళల కోసం సరికొత్త విభాగాన్ని సృష్టించింది. 2024లో, ఆ ప్రామాణికతను కొనసాగించడం కొనసాగుతుంది. వినోదాత్మక నమూనాలు, విలువైన లోహాలతో కూడిన ప్రత్యేకమైన పదార్థాలు, సాహసోపేత రంగులు మరియు పాప్ సంస్కృతికి ప్రాతినిధ్యం వహించే మోటిఫ్‌ల ద్వారా కళాత్మక వ్యక్తీకరణలకు కాన్వాస్‌గా ఉపయోగపడే ఆభరణాలతో మహిళలు సరదాగా ప్రయోగాలు చేస్తున్నారు. ఆర్ట్ డెకో ట్రెండ్ ఇప్పటికే రన్‌వే పై సందడి చేస్తోంది. స్టాకింగ్ ఇప్పటికీ ఫేవరెట్ గా కొనసాగుతోంది. వివిధ ఆకృతులు, రంగులు మరియు మోటిఫ్స్ తో తమదైన స్వంత ప్రత్యేక శైలి ని మణికట్టు, ఉంగరాలు మరియు నెక్‌వేర్‌లతో వారి కథనాన్ని రూపొందించడానికి మహిళలను ప్రోత్సహిస్తుంది. ఈ సంవత్సరం తమను తాము వ్యక్తీకరించుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది.